ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74083
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి చందాదారులు

	ఏజంటు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విమానం ద్వారా రు
సంవత్సరానికి	30.60 —	30.00 —	35.00
అర్ధ సంవత్సరానికి	15.30 —	16.00 —	20.00
మూడు నెలలకు	7.65 —	8.50 —	10.50
ఒక నెలకు	2-55	—	—

6 JAN 1965

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111051

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

బ్లాకయిల్ 99 అంగుళాలకు కాలం అంగుళానికి		4.00
కంట్రాక్టు 100 అంగు. 12 నెలలకు	"	3.00
కంపెనీ, బిందువు, కోట్సు నోటీసులు	"	6.00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	"	4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్
ఆంధ్రభూమి,
సికింద్రాబాద్ (ఆం.ప్ర.)
వివరాలకు

సంపుటి 5 : సంచిక 105 * సికిందరాబాద్ 16-1-1965 శనివారం * 4 పేజీలు : 7 పైసలు

నాలుగవ ప్రణాళికలో అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించి విద్యారంగంలో ప్రత్యేక ప్రాధాన్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15

విద్యారంగాన్ని జాగ్రత్త పరచి, తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించే విధంగా నాలుగవ ప్రణాళికా కాలంలో అర్థికాభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించి విద్యారంగంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని ప్రణాళిక సంఘ సభ్యుడు డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు నేడిక్కడ చెప్పారు.

ముందుతరం వారికి కేవలం అక్షరాలు మాత్రమే తయారు చేయడం కాకుండా అభివృద్ధి కార్యక్రమాలలో పనుచేసే ప్రాధాన్యతగా విధంగా వారిని తయారు చేయటం అవసరమని తన రాష్ట్ర పర్యటనలో తాను గుర్తించినట్లు డాక్టర్ రావు తెలియ చేసారు.

విద్యారంగాన్ని పునర్జీవింప చేయవలసిన అగత్యం ఇప్పుడు అవసరమైందని ఆయన అన్నారు.

విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయుల సంఘం అఖిల భారత ద్వితీయ మహాసభ సందర్భంగా డాక్టర్ రావు గారానికి వచ్చారు. ప్రణాళిక వ్యవస్థలో వివిధ అంశాలు, ముఖ్యంగా విద్యారంగం పాఠశాల సంక్షేమం విదేశ వ్యాపారం రంగాల గురించి డాక్టర్ రావు ప్రస్తావించారు.

కాకినాడ ప్రవేశ పథకం లో అత్యధిక పరిస్థితి ప్రవేశించిన తర్వాత విద్యారంగం పట్ల శ్రద్ధ తీసుకోవలసిందని ఆయన అంగీకరించారు. విద్యార్థి సంఘాల సంక్షేమరంగాలకు కేటాయించిన విధులను ముఖ్యమైన ఇతర రంగాలకు బదిలీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

అంధ్రభూమి ప్రతినిధి రాజ భవన్ అతిథి మందిరంలో డాక్టర్ రావుతో జరిపిన ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా చెప్పారు.

గతసంవత్సరం తాను ఆంధ్ర పర్యటన సందర్భించిన సందర్భాలలో, పాఠశాల సంక్షేమ కార్యక్రమాలకు ఆర్థికంగా విధులను కేటాయించవలసినదిగా ముఖ్యమంత్రికి తాను సూచించిన విషయాన్ని డాక్టర్ రావు ఇప్పుడు గుర్తు చేసారు.

తత్ఫలితంగా, అదనంగా మూడు కోట్ల ప్రాథమిక పాఠశాలను స్థాపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నాలుగవ ప్రణాళిక కాలంలో విద్యారంగానికి సముచిత ప్రోత్సాహం అభించగలదని డాక్టర్ రావు చెప్పారు.

నాలుగవ ప్రణాళికలో చేర్చదగిన తాను ప్రత్యేకాభివృద్ధి పరిస్తున్న మూడవ కార్యక్రమాల గురించి డాక్టర్ రావు మాట్లాడుతూ జూనియర్ స్టాయి నుండి పై వ్యవసాయ శిక్షణ కేంద్రాలను ప్రతి జిల్లాలో స్థాపించడం అవసరమని తమకు అభిప్రాయం కలదని చెప్పారు.

ఈ పథకాన్ని ప్రణాళిక సంఘం యాత్ర పాయంగా ఆమోదించినదని పరిశీలన బృందం వివరాలను రూపొందిస్తున్నదని ఆయన తెలియజేసారు. గ్రామీణ జనాభాలో సంబంధించి కనీసం విద్యార్థులు కనీస తరగతి ఉత్తీర్ణులైనవారికి వ్యవసాయానికి సంబంధించి రెండు మూడేళ్ళ కోర్సు ఏర్పాటుచేయడం ఈ పథకం ఉద్దేశమని ఆయన చెప్పారు.

ఢిల్లీలో రిపబ్లిక్ దినం పండగ సందర్భంగా జరిగే ఉత్సవాలలో పాల్గొనబోతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బృందం "మాదుల" అనే జానపద నృత్యాన్ని "లోనాలమ్మ" అనే అలంకృత శకటాన్ని ప్రదర్శిస్తారు.

ఫిబ్రవరి 27న కేంద్ర బడ్జెట్ ప్రతిపాదన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 15

ఫిబ్రవరి 17వ తేదీన ప్రారంభం కానున్న లోక్‌సభ బడ్జెట్ సమావేశం మార్చి 7వ తేదీవరకు కొనసాగగలదని లోక్‌సభ సచివాలయం రూపొందించిన కార్యక్రమం ద్వారా తెలుస్తోంది. ఈ శాంతంలో మొత్తం 24 రోజులు లోక్‌సభ సమావేశాలు జరుగుతాయి. ఫిబ్రవరిలో 8 రోజులు మార్చిలో 16 రోజులు, ఏప్రిల్‌లో 20 రోజులు, మే నెలలో 5 రోజులు సమావేశాలు జరుగుతాయి. ఫిబ్రవరి 17వ తేదీ పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగంతో లోక్‌సభ బడ్జెట్ సమావేశం ప్రారంభమవుతుంది.

ఫిబ్రవరి 29వ తేదీ ఆదివారమైనందుగా 27వ తేదీన కేంద్రబడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెడతారు.

బడ్జెట్ సమావేశంలో ప్రైవేట్ బిల్లులు, తీర్మానాలకు గాను రోజులు కేటాయించారు.

విద్యుచ్ఛక్తి తీగలో అగ్నిప్రమాదం

పెయింటింగ్ టూయా జనవరి 15 (రాయిటర్)

ఇక్కడ మానవి వ్యాధుల ఆస్పత్రిని నిన్న సంభవించిన అగ్నిప్రమాదం ఇద్దరు రోగుల మరణించారు. ప్రమాదం వలనంగా ఆస్పత్రిలో 200 మంది రోగులను వారి వారి స్థానాలకు మార్చవలసి వచ్చింది.

12 మంది శాస్త్రజ్ఞులకు భట్నాగర్ స్మారక అవార్డుల బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 15 (పిటిఐ)

ఇంజనీరింగ్, విజ్ఞాన రంగాలలో కృషికి పరిగణనగా విశ్వవిద్యాలయాలకు చెందిన భారతీయ శాస్త్రజ్ఞులకు శాంతిస్వరూప్ భట్నాగర్ స్మారక అవార్డులు అభించాయి.

కేమవల్ ఫిజికల్ లేబొరేటరీ ఆడిటోరియమ్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో విద్యామంత్రి శ్రీ చాగ్లా బహుమతులను ప్రదానం చేశారు.

యువ శాస్త్రజ్ఞులకు ప్రోత్సాహం కల్పించడానికి ఈ బహుమతులు దోహదం చేయగలవని శ్రీ చాగ్లా తన ప్రసంగంలో అన్నారు.

ఈ అవార్డులను 1958 వ సంవత్సరంలో వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధన మండలి ప్రవేశపెట్టింది.

బహుమతులు పొందిన శాస్త్రజ్ఞుల పేర్లివి:

డాక్టర్ ఎమ్ జి కె. మీనన్, డాక్టర్ టి ఆర్. గోవిందాచారి, ప్రొఫెసర్ టి ఎస్. నాగరాజన్, డాక్టర్ శ్రీ హెచ్.ఎస్. సేఖ్సా, డాక్టర్ జి ఎస్ రామచంద్రన్, డాక్టర్ (శ్రీమతి) అనిమా చటర్జీ, డాక్టర్ ఎమ్.ఎస్ స్వామినాథన్, డాక్టర్ ఆర్ బి అరోరా, డాక్టర్ విక్రమ్ ఎ సారాభాయ్, డాక్టర్ ఎస్ పి. భట్టాచార్య, డాక్టర్ బి.కె. బలాజీ, శ్రీ ఎమ్ ఎమ్. మూర్తి.

"తెల్ల మరుగుజ్జు" నక్షత్రాల తాపమానం

లెనిన్‌గ్రాడ్, జనవరి 15

లెనిన్‌గ్రాడ్ ఖగోళ పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త అలెగ్జాండర్ కొలెసేవ్ 'తెల్ల మరుగుజ్జు' అనబడే చిన్న ప్రమాణం నక్షత్రాల తాపమానాన్ని కనిపెట్టారు. ఈ నక్షత్రాల తాపమానం 5 000-15000 పెంటి గ్రేడు డిగ్రీల మధ్య వుంటుందని గడిచశాస్త్ర రీత్యా ప్రచారమంగా ఊహిస్తారు రుజువు చేశారు.

లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయ పరిశోధనాలలో కనిపెట్టబడిన యీ ముఖ్యమైన విషయాన్ని "అత్యధిక తాపక్రమం కొద్ది కేలంగల నక్షత్రాల పరిశోధన విషయంలో ఒక మాతన దశగా" శాస్త్రజ్ఞులు పరిగణిస్తున్నారు.

మంచుకొండ కూలగా 7 మంది మృతి

ఒసన్ ఫాల్స్ (స్విట్జర్లాండ్) జనవరి 15 (రాయిటర్)

గత బుధవారం రాత్రి ఈ పట్టణంపై మంచుకొండ విరిగి పడిన ప్రమాదంలో 7 మంది మరణించారు. మరి ఆరుగురు గాయపడ్డారు. పట్టణం లోయిలోని గృహాలు ధ్వంసమైనాయి.

ఉపాధ్యాయులకు చెల్లని చెక్కులు

(ఆంధ్రభూమి విలేకరి)

పొన్నూరు జనవరి 15

పొన్నూరు, కూచిపూడి, చెరుకుపల్లి కొలూరు గ్రామాలలో సీనియర్ బేసిక్ పాఠశాలల ఉపాధ్యాయులకు 46 మంది గుంటూరు జిల్లా పరిషత్ వారు యిచ్చిన చెక్కులు చెల్లబడక తిరస్కరింపబడిన విషయం నేడిక్కడ తెలియ వచ్చింది. ఈ చెక్కులను జనవరి 9వ తేదీన ఉపాధ్యాయులకు పంపారు.

గుంటూరు జిల్లా పరిషత్ ప్రసాదించిన ఈ చెక్కులను తిరస్కరిస్తూ బ్యాంకింగ్ రికార్డులు 11 జిల్లా పరిషత్ కాలూకు ప్రాథమిక విద్య పద్దుక్రింద, తగినంత నిధులు లేని కారణంగా ఈ చెక్కులు తిరస్కరింప బడినవని" వివరణ చేయబడింది.

పొన్నూరు ఉపాధ్యాయులకు జనవరి 7వ తేదీన కాపట్ల పబ్లిక్ రికార్డుపై యిచ్చిన చెక్కులు తిరస్కరింపబడగా, ఉపాధ్యాయులు ఈ విషయం పరిషత్ అధికారుల దృష్టికి తెచ్చారు. పరిషత్ వారు వాటిని పబ్లిక్ రికార్డు తెప్పించి పబ్లిక్ రికార్డుపై మరొక చెక్కు ప్రసాదించారు తెప్పించి అది కూడా తిరస్కరింపబడింది.

సంక్రాంతి పండుగకు పంతొమ్మిదిగా గడవబడ్డ నమ్మకొని, కొండంత ఆశతో జీతాలుకై ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు, సంక్రాంతి కూడా ఏకాదశి ప్రతంగా గడుపవలసిన దుస్థితి యెర్పడింది.

ప్రాథమిక పాఠశాలలను 1959 లో స్వాధీనం చేసుకొన్న తరువాత, పరిషత్ చరిత్రలో ఇలా చెక్కులు మంజూరు చేయడం ఇది కాగల పర్యాయము.

రహస్య సమావేశానికై లోక్‌సభ సభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 15

అణ్వస్త్ర నిర్మాణ సమస్యకు చర్చించడానికిగాను బడ్జెట్ సమావేశాలు జరిగే రోజులలో పార్లమెంట్ రహస్య సమావేశం జరగాలని లోక్‌సభకు చెందిన పలువురు ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెస్ సభ్యులు కోరినట్టు తెలుస్తున్నది.

లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 17వ తేదీన ప్రారంభమౌతాయి.

ఢిల్లీలో ప్రేలుడు వస్తువుల స్వాధీనం

న్యూఢిల్లీ, జనవరి 15 (పిటిఐ)

గత పదిహేను రోజులలోనూ ఢిల్లీ పోలీసులు 36 వేల పౌన మేరకు పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో 12 మందిని అరెస్టు చేశారు.

గాలి పటాల పోటీలో ఒకరి మృతి

కాకినాడ జనవరి 15 (పిటిఐ)

సంక్రాంతి పండుగ సందర్భంగా కాకినాడ, భవనగిరి పట్టణాలలో గాలి పటాలు ఎగుర వేస్తున్న సందర్భాలలో పై నూ దాటు పడి ఒక వ్యక్తి మరణించి, ఒక వ్యక్తి తనిపోయాడు. 10 మంది గాయపడ్డారు.

మహా సమాధి సంక్షేమానికై హైందవ ధర్మ సముద్ధరణ

నేపాల్ రాజు మహేంద్ర ఉద్ఘాటన: ఆర్. ఎస్. ఎస్. ఉత్సవ సభకు సందేశం

నాగపూర్, జనవరి 15 (పిటిఐ)

పరస్పర విద్వేషాలు సంఘర్షణలతో ప్రపంచం సంక్షుభితమైనదని మానవసమాజం వినాశానికి చేరువౌతున్నదని, హిందూధర్మం సర్వవిధాల ఉన్నత సిద్ధాంతాలను మానవుడు భయంకరమైన ఈ పరిస్థితిలో శాంతిదగల పని చేపట్టాలని నేపాల్ రాజు మహేంద్ర ఉద్ఘాటించారు.

హిందూ ధర్మానికి సంబంధించిన విశిష్టమైన విజ్ఞానప్రసారం చేసి తన జీవితాన్ని సమర్పించుకున్నవి మహేంద్ర అన్నారు.

శాస్త్రీయ పద్ధతి సంఘ సంస్థను పాయత్రం ఆక్కడ ఏర్పాటు చేసిన సభకు రాజు మహేంద్ర ఒక సందేశం పంపించారు. సందేశంలో పై విధంగా పేర్కొన్నారు.

స్వయం సేవక్ సంఘం ఏర్పాటు చేసిన సభకు హాజరుకాలేనందుగా ఆర్.ఎస్.ఎస్. నాయకుడు రాజు మహేంద్రను లోగడ అహ్వానించారు. దానిని ఆయన మొదట ఆమోదించారు అయితే అనంతర పరిణామాలను పురస్కరించుకుని నాగపూర్‌కు వచ్చినట్లే మోహనకు (మహేంద్ర) వీలు కుదరడం జరిగింది.

గోల్వాల్కర్ కార్యదర్శి జాక్టర్ వి కె రావు నేపాల్ రాజు సందేశాన్ని చదివారు.

మనిషి మనిషి హిందువులుగా మారి హిందూ ధర్మాన్ని పరిరక్షించుకు, హిందూ ధర్మ సముద్ధరణకు ముందుకు వచ్చినట్లే మన జాతి, జాతీయ సమాజం పురోగమించడం పరిరక్షించుకోవడం సాధ్యం కాగలదని రాజు మహేంద్ర ఉద్ఘాటించారు. మానవజాతి సంక్షేమం కొరకు మనం ఈ విద్యాన్ని గుర్తించడం అవసరమని ఆయన ఉద్బోధించారు.

హిందూ సమాజంలో జరిగిన హీనతలను తొలగించి హిందువులు ఐక్యతతో పోయినట్లయితే కార్య సాధన కడుతున్నారని ఆయన అన్నారు.

ప్రపంచ దృష్టిలో అన్ని విధాలా నేపాల్ ను ఆదర్శహిందూ సామ్రాజ్యంగా అభివృద్ధిపరచడం తమ అభిమతమని మహేంద్ర ఉద్ఘాటించారు.

భారత దేశానికి నేపాల్ ఆప్త దేశంగా ఉంటున్నదని, హిందువులకు ఆదర్శప్రాయంగా ఉంటున్నదని, రాజు అన్నారు.

ప్రపంచ దేశాలలో హిందువులకు స్థానాన్ని పునరుద్ధరించి, తన ప్రభావితమైన కార్యక్షేత్రం నేపాల్ కు ఉన్నదని ఆయన అన్నారు. ఒక విధంగా నేపాల్ (శ్రీ) ప్రపంచంలోని హిందువులందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

హిందువుగా తాను నాగపూర్ నగరంలో పాల్గొనడానికి పోయినట్లయితే కార్య సాధనకు దక్కుతున్నానని ఆయన అన్నారు.

ధూమ పానం గురుకులపని నప్పుడు పనామాను గుర్తుంచుకోండి. లక్షలాదిమందిదీనికోసం పోరుకుంటారు

పనామా
సిగరేటు స్టాలుకు దయచేయండి

ఈ కంపెనీవారి ప్రయిజు కూపనుక్రింద ఈ సంవత్సరము నూతన అద్భుతమైన బహుమతులు ఉచితముగా అభిస్తాయి

ప్రతి ఒక పనామా సిగరేటు పెట్టెలోనూ లేక రెండు పెట్టెలు ఫిల్టరు కలిగిన సిగరెట్టు పెట్టెలులోనూ కొనుకొనేవారికి ఉచితముగా ప్రయిజుల కూపను ఇవ్వబడును. ఈ క్రింద వివరించిన అమూల్యమైన బహుమతులు అభిస్తాయి.

1	ఫిలిప్స్ మాగ్నా రేడియో 7 బాండ్లు కాండు గలది అంబాలా వెం రు.	1020
2	నేషనల్ ఎలా రేడియో 8 బాండ్లు 4 కాండది	610
3	బుక్ ట్రాన్సిస్టర్	460
4	ఉపగ్రహ డిలక్సు కాలుకుట్టు మెషిను	260
5	హెర్కులిస్ సైకిల్	225
6	లాలి 16" టేబిల్ ఫాను	195
7	హెచ్ పి పాకెట్ టేబిల్ కోళం గడియారం	160
8	బిన్నికంపెనిలో తయారై పెరుపొందిన కలంగం పేనుగల కిట్టుచిర	145
9	బిర్ పేన గ్యాస్ సిలిండర్ మరియు రెండు బిర్ స్టవ్‌లతో పనా గెలిచినవారి పెరు చెక్కబడును	145
10	విడియోకిట్టు 8 రోజులకు ఒకసారి వీగము ఇవ్వబడు గడియారం	125
11	డి.వి.యం. టెరిలిను మాటుకు పరిపోవు పూ గుడ్ క్లోతో	120
12	హెచ్ పి పాండను తేది తూపు గడియారం	100
13	క్లిర్ టోను ఎలక్ట్రిక్ గోడ గడియారం	95
14	హోప్లస్ కుకర్	85
15	రంగు మార్చుగల లిఖర్టి పమూన టెరిలిను [illegible]	80
16	నేవి ప్రెయిసికల్ స్కూటర్ పమూన	60
17	పవ్ ఫ్లాస్కు, రిపింటు టిపిను	45
18	ఎలక్ట్రిక్ కెటిల్	40
19	క్లిర్ టవ్ ఎలక్ట్రిక్ అయిరను	40
20	లిఖర్టి టెరిలిను మరియ గుడ రంగులు మారునది	40
21	మాటు టేను	40
22	పవ్ బ్యాకుపం బ్రష్	20
23	టేబిల్ లాంపు	40
24	పిర్ (గాలి) పంపు	20
25	పవ్ లాజా ఫ్లాస్కు	15
	మొత్తం రూ.	4000/-

ఇవేగాకుండా ఒక బుక్ స్టాలెక్ ఉచితంగా నేడు మాత్రం ఇవ్వబడును.

పాల్గొనదలచిన వెడిమంది ఒక పెంలోగా ప్రయిజుకు పాల్గొనుచున్నారు తమ పోయిజులు తిరుగానిపోవిచిన అట్టి పోయిజులు కార్యాలయమునకు చెందును. పోయిజు పట్టికలకు పెంపైన పోటీకు అర్హులు కలిగి ఫలితమగును. మీకిచ్చిన పోయిజు నక్కలకు పోటీకు కొన్నతో దానికి మేము కాదుంగనుకాము.

ఇట్లు పనామాలను ప్రదర్శనము ముగిసిన మరుసటి రోజున తీయబడును

డిస్ట్రిబ్యూటర్లు:
జి. యం. పోపి
లోగులకుంట హైదరాబాద్

శ్రీనిలయం వారి
శ్రీకృష్ణ తులా

కథ, నిర్మాణం... బి.యస్.రాయుడు
దర్శకత్వం..... బి.వి.రెడ్డి
రచన..వాటూరి • సంగీతం..సి.ఆర్.సుబ్బరామన్
కూర్పు...శ్రీరాములు నాయుడు
ఛాయ..వర్ధరాజన్ • పాటలు..శ్రీశ్రీ,శ్రీరుద్ర
ప్రొడక్షన్ కంట్రోలర్... జె.వి.కె.రాజు
నేపథ్యగానం: ఘంటసాల, సుశీల, పి.రాపురం, స్వర్ణలత

.....తారాగణం.....
కైలోరావు, వసంత, శారద, చలం, మనాకుమారి, సత్యనారాయణ, కె.వి.యస్.శర్మ, పి.కె.టి సూర్యకళ, అల్లూరి లింగయ్య, బాలకృష్ణ, నాగయ్య
.....సంగీతం.....
స్టూడియో:- శ్రీ సారథి
.....హైదరాబాద్.....

పంచాంగం

శనివారం—జనవరి 16

శ్రీమన్నిధి శాంధ్రమాన ప్రకారం శోభకృత్ సంవత్సర పుష్యశుక్ల చతుర్దశి రాత్రి గం 10-52 నిం॥ వరకు తదుపరి పూర్ణిమ అర్ధరాత్రి గం 9-16 నిం॥ వరకు తత్పశ్చాత్ పుష్యమి నక్షత్రము ఉదయము గం॥ 2 ని॥ అమంది గం 7-52 నిం॥ వరకు

ఉదయం పాలాధారణముగా ఏనుముఖ్య విషయములందును శుభముగాదు ఉద్యోగ ప్రయత్నములు అర్థిక వ్యవహారములు క్రీడారంగ విషయములు ఉన్నతాధికారులతో సంప్రదింపులు మానుకొనుట మంచిది

మధ్యాహ్న పాయం సమయముల ప్రయాణములకూ వ్యాపార విషయములకూ, బహిరంగ సభలకూ పెళ్ళు శుభకార్యములకూ అనుకూలము.

వ్యాపార రంగాలు:- మాసెలు మూసెగింపుల ధర హెచ్చును వెండి బంగారములు, స్టాకులు షేర్లు యథాతథముగా నుండును. ప్రతి జనవరి ధర తగ్గును

ఆంధ్రభూమి

శనివారం, 16 జనవరి '65

ఒరిస్సా ప్రధానమంత్రి

ఒరిస్సా ముఖ్యమంత్రి బిజెప్ మిశ్రా వ్యవహారం శాలం గడిచిన కొద్దీ విచిత్రంగా తయారవుతున్నది ప్రధాని లాల్ బహదూర్ ప్రదర్శిస్తున్న నిశ్చేష్టత ఆశ్చర్యం కలిగించడం మానివేసి శాలా రోజులైంది. ఎటూ నిర్ణయించలేని స్థితిలో పడి ఆయన కాలహరణంతో కాలక్షేపం చేస్తున్నారు. "మిశ్రా నిష్కళంకుడు ఆయన రాజీనామా చేయవలసిన అవసరం లేదు:"-అని ప్రధాని ఖండితంగా తీర్పు చెప్పి ఉదంతాన్ని ముగించలేదు. అటువంటి ధైర్యం ఉన్నా బాగుండేది. కొన్ని అభియోగాలకు ఆధారం ఉందని రుజువైంది. అంచేత కైదొలగవలసిందేని మిశ్రాకు చెప్పాలి. ఎంత త్వరగా చెపితే అంతమంచిది. ఇప్పటికే దేశం విసుగెత్తి పోయింది. బిహార్ ప్రధాని తటపటాయిస్తున్నారు అంటే మిశ్రా-పట్నాయక్ జంటకు లోలోపల అంత వలుకుబడి ఉందని భావించవలసి వస్తున్నది.

సమస్య తీవ్రతను బట్టి శాక వ్యాకుల వలుకబడిని బట్టి వ్యవహరించడం ప్రస్తుతానికి పదుపాయంగా ఉంటుందేమో కాని నైతికంగా పాలకవర్గంనీరసిస్తుంది

ఆ పంగతి పాలకవర్గానికి తెలియదా అంటే తెలుసు కాని నైతిక విలువలకంటె రాజకీయ అవకాశవాదమే ఎక్కువ ప్రయోజనకరమని అనుభవరీత్యా తెలుసుకున్నారు. కైరాన్ విషయంలో మార్గాంతరం లేకపోయింది దాస్ కమిషన్ విచారణ బహిరంగంగా జరిగింది. మిశ్రా విషయంలో అలాంటి పొరపాటు జరగకండా జాగ్రత్త పడ్డారు అభియోగాలపై దర్యాప్తు చాలా గుప్తంగా నడిచింది రహస్య పోలీసుశాఖ నివేదికలో ఏముందో బహిర్గతం కాలేదు నివేదికను పరిశీలించిన కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం పదేపదే సమావేశమైందిగాని చివరకు ఏమి నిర్ణయించిందో అంతకంటె తెలియదు అంతా గోప్యం. తుది నిర్ణయం తీసికోవలసిన ప్రధాని మాటాడరు ఎప్పుడడిగినా "కొద్ది కాలం నిరీక్షించండి మీకే తెలుస్తుంది" అంటారు గాని అంతకంటె ఎక్కువ చెప్పరు మిశ్రాను కలుసుకుని చర్చిస్తూంటారు; ఉత్తరాలు వ్రాస్తూంటారు మిశ్రాగారు ఏవో సంజాయిషీలు చెపుతూంటారు. ఈ బృహత్కథకు అంతం కనబడదు.

ఐతే సమస్య పరిశీలనకు వచ్చింది కనుక శీఘ్రతరంతో కాలక్షేపం చేయడం యింకెన్నాళ్ళో కుదరదు అటో యిటో తేల్చవలసిన సమయం ఆసన్నమైంది ఆలస్యంచేసిన కొద్దీ నిర్ణయం యొక్క విలువతగ్గిపోతుంది రాజీనామా యడానికి బిరెన్ మిశ్రా సంసిద్ధతను తెలియచేస్తున్నటు కాజా వార్త ఆయన రాజీనామాలు దేశానికొత్త కాదు. చేస్తానని అంటూనే ఉంటారు చివరి నిముషాన ఆశాభంగం కలిగిస్తూ వే ఉంటారు ఇదొక ప్రహసనం స్థాయికి దిగజారకముందే ప్రధాని గట్టి నిశ్చయానికి వచ్చి వెంటనే మిశ్రాను గద్దె దింపడం సమంజసం. ప్రజలు చెడిపా ఫలం దక్కితే కొంతవరకయినా అన్నట్లు దేశం పూర్తిగా విసుగెత్తి పోయిన తర్వాతనిర్ణయాన్ని ప్రకటిస్తే రక్తి కట్టదు

ఇక్కడ ప్రాముఖ్యం యివ్వవలసింది మిశ్రా అనే వ్యక్తికాదు. నైతిక ధైర్యాన్ని ప్రదర్శించవలసిన తరుణంలో అగ్రనాయకత్వం ఎలా ప్రవర్తించిందవేది ప్రశ్న. కొన్ని కనీసపు నైతిక విలువలకు గౌరవం, పాటింపు ఉండాలి. అన్ని సమస్యలూ కాలమే పరిష్కరిస్తుందనుకోవడం రాజనీతిజ్ఞత కాదు. ఆ సూత్రం అన్నింటికీ వర్తించదు ఇప్పటికే అగ్రనాయకత్వం యింటా బయటా ఒక ధోరణి, ఒకలక్ష్యం లేకండా నైమిత్తికంగా కాలక్షేపం చెస్తున్నదా. సమస్యలు చూడలోతే కారుమేఘాల వలె కమ్ముకుంటున్నాయి. ఆహారం కరువు పాలకవర్గానికి అగ్ని పరీక్షగా తయారైంది. అలాంటిదే అవినీతి సమస్య పార్టీలో చూడలోతే చీలికలు నిస్పృహలు ఎక్కువైనాయి. కేంద్రంలో పదవులు కోల్పోయిన మాజీమంత్రులందరూ లాల్ బహదూర్ మంత్రివర్గం పట్ల ముఖావంగా ఉన్నారు. మొరార్జీ, మాలవియా మీనన్ జగజీవనరామ్—వాళ్ళల్లో ఏ ఒక్కరూ ఇంత వరకూ ఉత్సాహంగా లాల్ బహదూర్ ను బహిరంగంగా సమర్థించడం లేదు.

అటువంటి వాళ్ళు లోలో పల అలుకవహించి, రాష్ట్ర నాయకులు హద్దుమీరి ప్రవర్తించి ప్రజలు అసంతృప్తిగా ఉంటే, కేంద్రం సాధించగలిగేదేముంటుంది? కనీసం ప్రజలలో కొత్త విశ్వాసాన్ని చిగురింప చేయగల్గితే బాగుంటుంది. అవినీతిని సహిస్తూ మిశ్రా వంటి వారిని భరించినంతకాలం ప్రజలు కూడా ఉత్తేజితులు కాలేరు.

నగరంలో ఫామిలీలెఫ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు

హైదరాబాద్ జనవరి 15 (పి. టి. ఐ) నైతిక, సాంఘిక పునరుజ్జీవన శిక్షణ కేంద్రం అధ్యాత్మవిద్యాపీఠం ఫామిలీ లైఫ్ ఇన్‌స్టిట్యూట్‌కు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న పాయంత్రం ఇక్కడ ప్రారంభోత్సవం చేసారు ఈ సందర్భంలో జరిగిన సభకు ఇన్‌స్టిట్యూట్ వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షులు ఆర్థిక మంత్రి డాక్టర్ పి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. సభా ప్రారంభంలో శ్రీ హనన్ అస్కార్ ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పి ఇన్‌స్టిట్యూట్ లక్ష్యాలను, ఆశయాలను వివరించారు.

విదేశాలకు అమెరికా "కనీస" సహాయం

ప్రెసిడెంట్ జాన్సన్ ప్రతిపాదన

వాషింగ్టన్ జనవరి 15 (యూనైటెడ్ ప్రెస్) విదేశాలకు 888 కోట్ల డాలర్ల సహాయం చేయడానికి ఉద్దేశించిన కనీస కార్యక్రమాన్ని ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న పార్లమెంట్‌కు సమర్పించారు.

విదేశాలకు సహాయం చేయడం ప్రారంభించినప్పటి మొదలు ఇంత చిన్న మొత్తాన్ని గతంలో ఎన్నడూ కోరడం జరగలేదని ప్రెసిడెంట్ జాన్సన్ పేర్కొన్నారు

ఏలూరులో పొదుపు ఉద్యమ ప్రచారం

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు జనవరి 15

స్థానిక హిందూ యువజన సంఘం ఆధ్వర్యాన ఈ నెల 11 12 తేదీలలో వాటర్ పోలో జరిగాయి. ఈ సందర్భంలో పిల్లాపైన సభలో కేంద్ర ప్రభుత్వ జాతీయ పొదుపు పథకం హెచ్చరిక అధికారి శ్రీ కె. చంద్రయ్య (పైడరాజా) ప్రసంగిస్తూ జాతీయ పొదుపు పథకాన్ని బలపరచవలసిందని పిలుపునకు విద్యార్థులకు విజ్ఞప్తి చేసారు

ఈ పథకం లక్ష్యాలను ప్రయోజనాలను ఆయన వివరించారు

పొదుపు పథకం అమలుకార్యక్రమం గురించి శ్రీ చంద్రయ్య పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు అధ్యక్షులు తదితర అధికారుల అనధికారప్రముఖులతో చర్చలు జరిపారు.

ఏలూరులో 32 మంది జూదరుల అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు జనవరి 15

ఏలూరు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పి వెంకట్రావు ఈ నెల 11వ తేదీ రాత్రి పట్టణాలోని రిక్రియేషన్ క్లబ్ మీద పట్టణ పరిసర ప్రాంతాలలోను దాడులు జరిపి 8 మంది జూదరులను అరెస్టుచేసి. 180 రూపాయల మొత్తాన్ని వశపరచుకొని జూదం చట్టంక్రింద కేసులు పెట్టారు

అమరావతిలో నాగార్జున విశ్వవిద్యాలయం స్థాపనకై అభ్యర్థన

ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పణ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు జనవరి 15

వ్యవసాయాన్ని శాస్త్రీయ పద్ధతులలో ఒక పద్ధతిగా నిర్దేశించి తద్వారా అధికోత్పత్తి జరగదని అంతేగాక, ఇతర పరిశ్రమలుగూడ వైభవాలవని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ నెల 12వ అమరావతిలో వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తూ అన్నారు

ప్రారంభోత్సవ సభకు రాష్ట్ర కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. అమరావతి పంచాయతీసమితి ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించబడింది. విజ్ఞాన పత్రంలో నాగార్జున విశ్వవిద్యాలయం. బౌద్ధ సంస్కృతికి మూలమైనఅమరావతిలో పే పెంపొందాలని పీఠం రెండువరుసలు పంచేట్లుగా కృష్ణవరద ముంపు తొలగించటానికి ప్రత్యేక పథకాన్ని అమలుజరపాలని కోరారు.

ముఖ్యమంత్రి స్పందిస్తూ. బాల్యవివాహాలకు లాంటి వ్యవసాయానికి ఎక్కువ మొత్తం కేటాయించబడిందనీ మన రాష్ట్రంలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకై ఇప్పటివరకు అనగా ఈ సంవత్సరాలకాలంలో 14 కోట్లు వ్యయపరచబడిందని, ఇంకను కేంద్రం కొంత మొత్తాన్ని ఇవ్వనున్నదనీ రాష్ట్రప్రభుత్వం గత మూడు సంవత్సరాలలో కేవలం నైపర్ ఇరిగేషన్ పనుల కింద మొత్తాలను ఖర్చుపెట్టిందనీ ఇదంతా అత్యధిక ఆహారోత్పత్తి పూర్వకేవన్న విషయం స్పష్టపరిచారాదని అన్నారు

వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు చేస్తున్న పరిశోధనల ఫలితాలు రైతాంగానికి అందుబాటులోకి వచ్చి వారు వాటివలన ప్రయోజనం పొందినవాడు దేశం ఆహార రంగంలో ముందుకు పోగలదని, పంచాయతీసమితులు, జిల్లా పరిషత్తులు, జిల్లా కలెక్టర్లు ఆహారోత్పత్తి అధికం చేసే సందర్భంలో, కేమకటిన్న అత్యధికంగా వ్యవసాయం అనీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేసారు. కాసేపు విశ్రమించి శ్రీ గణపతి రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పైకుంఠపురం పంపింగ్ స్కీము మరమ్మతులు అయిందనీ అందుకు ముఖ్యమంత్రిగారిని అభినందించాలని అన్నారు

నిర్వాహకులు శ్రీ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వ్యవసాయంలో శిక్షణ తరగతులు పనిచేస్తాయనీ కృషికర్మకుడ యువకులకు శిక్షణ ఇవ్వవలసి వారు రైతాంగానికి తోడ్పడగలరనీ అన్నారు.

అనంతరం వ్యవసాయ ప్రదర్శనలో పాల్గొన్న రైతులలో కాణ్యమైన పరక్క తెచ్చినవారికి ముఖ్యమంత్రి బహుమతులను పంచిపెట్టారు.

అనంతరం సందర్శకులతో సభ ముగిసింది.

పోటీ సమితి నెలకొల్పే యోచనలేదని సుకర్నో ప్రకటన

టోక్యో జనవరి 15 (పిటిఐ)

అన్యరాజ్యసమితి పోటీ సంస్థను నెలకొల్పే సంకల్పం లేదని ఇండోనేసియా అధ్యక్షుడు సుకర్నో జపాన్ రాయబారికి పైటోకు హామీ ఇచ్చినట్టు "క్యోడో" అనే జపాన్ వార్తా సంస్థ ప్రకటించింది

అన్యరాజ్యసమితి నుండి ఇండోనేసియా నిష్క్రమించడం అంటే సమితిని శామువ్యతిరేకిస్తున్నామనిభావించినామని కూడా అన్నారు

ప్రాసిడెంట్ ఫండ్ రాష్ట్ర ఇన్‌స్పెక్టరు నియామకం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ జనవరి 15

ప్రావిడెంట్ ఫండ్ చట్టం నిబంధనలు అమలును పర్యవేక్షించడానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇన్‌స్పెక్టర్‌గా శ్రీ ఎస్. వి. ఎస్. ఎస్. రామచంద్రరావును కేంద్రం నియమించింది

భద్రాచల ప్రాంతంలో మిరపపంటకు తెగుళ్ళు

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, జనవరి 15

భద్రాచలం ప్రాంతాలలో ముఖ్యంగా చెర్ల గ్రామం పరిసరాలలో మిరపపంటకు క్రిప్పుపాడ్ బోరర్ అనే తెగులు వ్యాధి విపరీతంగా వున్నది. స్థానిక మొక్కల పెంపకపు శాఖాధికారి పేర్కొంది తోడాటులో ఈ తెగుళ్ళ వ్యాధివ్యాపించకుండా నిరోధించడానికి సత్వర చర్యలు తీసుకొంటున్నారు మందులు అవస్యంగా అందుకున్నట్టున్నా దానివల్ల తెగుళ్ళ నిరోధక చర్యలు అమలుకు ఆటంకం కలుగుతున్నట్టున్నా తెలుస్తున్నది.

మీర్ అహ్మదలీ ఖాన్‌కు కేంద్ర వక్ఫ్ మండలి సభ్యత్వం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ జనవరి 15

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ కేంద్ర వక్ఫ్ మండలి సభ్యుడుగా నియమితులైనారు.

విజయవాడ న్యాయవాదుల సంఘ ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జనవరి 15

విజయవాడ న్యాయ వాదుల సంఘ తన కార్యవర్గానికి ఈ దగువవారు ఎన్నికైనారు: అధ్యక్షులు శ్రీ యతులు గొట్టిపాటి వెంకటేశ్వరరావు కార్యదర్శి శ్రీ ఎ. వి. పర్సింహారెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు

గాలి పడకలు

లండన్, జనవరి 15

గాలి పొరను రోగికి పడకగా ఉపయోగించే పద్ధతి ప్రయోగంగా బ్రిటన్‌లో దూసాగించారు. ఇందు కొరకు కొత్త పరికరాన్ని ప్రత్యేకంగా తయారు చేశారు హోవర్ క్రాఫ్ట్ సూత్రాన్ని ఈ పరికరం తలిందులు చేసి ఉపయోగిస్తుంది రోగికాళ్ళపై పనిచేస్తుంది గాలిపొర మంటలతో పెద్ద పెద్ద గాయాలయ్యే రోగులు శరీరానికి ఎంత మెత్తటి పడకయినా బాధకలిగిస్తుంది అట్టి రోగులకు బాగా ఉపయోగపడుతుంది ఈ పరికరం

శరీరం చేరికతగులకుండా రోగిని ఈ పరికరం పైన అట్లా నిలపెడుతుంది. హాస్పిటల్ లోని రాయల్ నేవల్ అరోపెడిక్ హాస్పిటల్ లో ఈ పద్ధతిని దూసాగించారు

రోగులందరికంటూ ఉపయోగకరంగా ఉండదు కనుక ఎంతమందికు రోగిని పైకి నిలపెట్టడానికి ఎంతగాలి కావలసినదీ నేవల్ ఇంజనీరింగ్ లాబొరేటరీ ఇప్పటికే నిర్ధారించినది.

ఇప్పుడు తయారైన పరికరంలో గాలి పొరమీద రోగిని హాయిగా పడుకో బెట్టవచ్చు

భద్రాచలం సమీపాన పులి స్వైరవిహారం

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం జనవరి 15

ఇక్కడికి 22 మైళ్ళ దూరాన వున్న మొరుమూరు గ్రామం పరిసర ప్రాంతాలలో ఇప్పటికి ఆరు పశువులు పులికి ఆహారమైనట్టు తెలియ వచ్చింది ఈపులి నోటికి అడ్డంగాను మెడ మీదను పడు పంది ముళ్ళు గుచ్చుకొన్న కారణాన ఆకలితో గ్రామం పరిసరాలలో తిరుగుతున్నట్టు దానిని చూచిన కొయవాళ్ళు తెలుపుతున్నది గిరి వివరాలు ఇలాగే కొనసాగితే కొయలపళ్ళు పండక పశువులు తిరిగి పనం పాటిలేదంతో పాటు జన సంచారమే ప్రమాదం వున్నట్టే భావిస్తున్నారు.

పద్మజానాయుడు ప్రమాణ స్వీకారం

విశాఖ జనవరి 15 (పి. టి. ఐ)

మరో జిల్లా పాలు పట్టిన తెలంగాణ గవర్నర్‌గా నియమితులైన శ్రీమతి పద్మజా నాయుడు నిన్న రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేసారు. ప్రభుత్వ న్యాయమూర్తి శ్రీ హెచ్. ఎస్. బోస్ ప్రమాణ స్వీకారం చేయించారు.

కైరో ఆహ్వానానికి నందా ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 15 (పి.టి.ఐ)

అరబ్ రిపబ్లిక్‌ను సందర్శించవలసిందిగా హోమ్ మంత్రి శ్రీ నందాకు కైరో నుండి మరోసారి ఆహ్వానం వచ్చింది ఆహ్వానాన్ని శ్రీ నందా అంగీకరించినట్టు తెలుస్తున్నది ఆయన పర్యటనకు ఇంకా తేదీ నిర్ణయం కాలేదు.

నగర కళాశాలలో ఆంధ్రసాహితీ దర్శనం

హైదరాబాద్ జనవరి 15

హైదరాబాదు విశ్వవిద్యాలయం కళాశాల ఆంధ్రపారమ్పర్య సమితి అధ్యక్షుడు ఆచార్య అధ్యక్షుడు శ్రీ యం. వి. పర్సింహారెడ్డి హితవరి శ్రీ కొత్తపల్లి అంజనేయశర్మ సర్వసేవకుల కేంద్ర ఈ నెల చివరి శనివారంలో "సాహితీ దర్శనము" పేర ఆంధ్ర వాఙ్మయ సంగ్రహ చరిత్రను ప్రాచీన సాహిత్యము నుండి నేటి ఆధునిక కవిత్వము వరకు పాఠకము ఫణితిలో పలువురు ప్రముఖ కవులు, రచయితలు, పండితులు విద్వద్గోష్ఠి నిర్వహిస్తారు, ప్రవేశరుసుము లేదు. ఇందులో వ్యాయ కళాశాలమంత్రి శ్రీ పి.వి. పరబ్రహ్మశాస్త్రి శ్రీ కృష్ణదేవరాయలుగా సంస్కృతి వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యం.ఆర్. అప్పారావు మనుమనుమడి గా డాక్టర్ దివాకర్ల వెంకటావధాని సన్నయ భట్టుగా శ్రీ కందవల్లి లక్ష్మీనరసింహం రాజాగా పరేంద్రుడుగా శ్రీ మాధవశర్మ తిక్కన్నగా, శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీనాథుడు, శ్రీ తలమంచర్ల పోతన్నగా శ్రీ తిక్కవరపు శాస్త్రి దూర్జటిగా శ్రీ ఉప్పల వేంగళి సూరన్నగా శ్రీ చేటూరి వేమూరి వెంకటకవిగా శ్రీమతి వాయని కృష్ణకుమారి రామభద్రాంబగా, శ్రీమతి యశోదా రెడ్డి, రంగమ్మగా శ్రీ వీరభద్రశాస్త్రి గిడుగు రామమూర్తి పంతులుగా పి. యస్. రావు రఘనాథ భూపాలుడుగా ఇంకా ప్రముఖసాహితీ వేత్తలు ప్రాచీనకవుల పాత్రలను పోషిస్తారు.

ఇట్టి విజ్ఞానయుక్తమైన ఆంధ్రసాహితీ దర్శనమును సాహిత్యాభిమానులు విద్యార్థులు తిలకించి ఈ కార్యక్రమమును విజయవంతము చేయవలసినదిగా ఆంధ్రపారమ్పర్య సమితి అధ్యక్షులు శ్రీ యం. వి. పర్సింహారెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు

ప్రజావాణి

మౌఢ్య నిర్ణయము

అయ్యా!

ఈ సంవత్సరం ఫిబ్రవరి 12వ తేదీన శుక్ర మౌఢ్యారంభమని పీఠాధిపతి జగద్గురువులు శ్రీ శారదా పీఠం పురాణపీఠ విద్యాధికారి మంచి వేంకట సుబ్రహ్మణ్య సిద్ధాంతిగారు తమ పంచాంగములో వ్రాసి ఉటంకించియున్నారు మరియు ఆంధ్ర పత్రిక కాలాన్యాయ పంచాంగకర్త శ్రీ పిడమర్తి సుబ్రహ్మణ్య సిద్ధాంతిగారు ఫిబ్రవరి 28న తేదీన యనియు మరికొందరు మార్చి 2వ తేదీనయనియు పరస్పర విరుద్ధముగా ప్రకటించియున్నారు మన ఆంధ్రదేశమున వివాహాది శుభకార్యములను గురు శుక్ర మౌఢ్యములలో జరిపించకుండుట శాస్త్రాచారమైన విషయము శ్రీయుతులు జన మంచివారి ప్రాతకును పిడమర్తివారి శాస్త్రకును 16 రోజులు తేడా అగుపించుచున్నది సిద్ధాంతమున గ్రంథ భేదమున ఒకటి లేక రెండు రోజుల వ్యత్యాసము విచ్చుకోవాగాని 16 రోజులు అంతరాయము కలవడుటచే శుభకార్యములు జరుపుకొనువారందరికి చాలా ఇబ్బందిగ యున్నది.

మరియు విశేషమేమన జనమంచివారు తమ పంచాంగంలో శుక్రచారాదులలో 3, 4, పర్యాయములు మాఘ శుద్ధ పాడ్యమి మౌఢ్యారంభమని వ్రాసారు. కాని సమస్త మౌఢ్యములు పట్టికలో మాఘ బహుళతదియ (తేదీ 18-2-65) గురువారం రాత్రి 9 దాటిన పంచమి (తేదీ 20-2-65) శనివారం వాడును వివాహాది శుభకార్యములకు అనుకూలమని తెలిపియున్నారు. జన మంచివారు పొరపాటు మాఘశుద్ధ పాడ్యమి మౌఢ్యారంభమని వ్రాసారు. కాని సమస్త మౌఢ్యములు పట్టికలో మాఘ బహుళతదియ (తేదీ 18-2-65) గురువారం రాత్రి

నేడే చూడండి !

మోహన్ టాకీస్

నిజామాబాద్.

జాయ్ ఫిల్మ్స్ వారి మహత్తర

హాస్య చిత్రం

"వీర్ భీమ్ సేన్"

కాళాగణం : చారుసింగ్, ముంతాజ్ అనిశాసుహ్ మహీపాల్

సంగీతం మదన్ మోహన్

ప్రపంచ ప్రఖ్యాతిపొందిన మల్లి యోధులు మరికొందరు.

నేడే చూడండి !

శంకర్ జైకిషన్ ఇంతవరకు సృష్టించిన సంగీతం ప్రమాణాలకు స్థాయికి తగిన మరొక సంగీత ప్రధానమైన హాస్య ప్రణయచిత్రం.

సుబోధ్ ముఖర్జీ వారి

"ఏప్రిల్ ఫూల్"

(ఈస్ట్‌మన్ కలర్)

కా॥ సాయిరాజ్ నూ. విశ్వజీత్

12 వ వారం

అశోక్ - మినర్వా

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటల వేళలు : 2.45, 6.00, 9.30

మార్కండేయ - వరంగల్

- ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల -

నేడే చూడండి !

"గీత్ గాయా పత్థరోంనే"

(ఈస్ట్‌మన్ కలర్)

V. SHANTARAM'S SOCIAL CLASSIC

GEET GAAYA PATTHARON NE

DIRECTED BY V. SHANTARAM

కా॥ రాజశ్రీ శాంతారాం జితేంద్ర మురళీధర్

దర్శకత్వం: వి. శాంతారాం

మహోజ్వలమైన 10 వ సంయుక్త వారం

నవరంగ్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు 2.45, 6.00, 9.30

— విజయా రిలీజ్ —

నేడే చూడండి ! నేడే చూడండి !!

దిగ్విజయమైన 14వ సంయుక్త వారం

కాయాచిత్రవారి

మంచి మనసు

ఎన్.టి. రామారావు, జగ్గయ్య, జమున

దర్శకత్వం: ప్రత్యగాత్మ

సంగీతం: రాజేశ్వరరావు - చలపతిరావు

రాహుల్ ముషీరాబాద్

రీగల్ ఖైరతాబాద్

రోజు 3 ఆటలు : 2.30, 6.00, 9.30

— వాణి రిలీజ్

వాణిజ్యభూమి

బొంబాయిస్టాక్ మార్కెట్‌లో నేపనల్ రేయాన్స్ వాటాలధర స్వల్పంగా పెరుగుదల

బొంబాయి, జనవరి 18

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో నేపనల్ రేయాన్స్ వాటాల ధర ఒక్కరూపాయి మూడు రూపాయలు పెరిగింది. రోజంతా వీటి ధర వ్యాపారంగానే ఉండి, ముగింపు వేళకు ఈ పెరుగుదల కలిగింది. వస్త్రటి రోజున జరిగిన సమావేశంలో ప్రిమియర్ ఆటో కంపెనీ డైవర్షన్ ఉపన్యాసం జరుపుకుంటూనే ఉండినప్పటికీ ఈ కంపెనీ వాటాలకు నేటి వ్యాపారంలో మద్దతులభించలేదు. ఇంతకు మించి నేటి వ్యాపారం మొత్తం మీద మందకొడిగా ఉండి, ముగింపు వేళలన్నీ ఇచ్చుమించు ప్రతిటి ముగింపు ధరల స్థాయికి దగ్గరలోనే ఉండిపోయాయి.

నేడు జరిగిన వ్యాపారంలో కంపెనీ స్టాక్ ఇండియా స్టీల్ వాటాలకు కొంత మంది గిరాకీ లభించడంలో వాటి ధర స్వల్పంగా పెరిగింది. మొత్తం మీద వ్యాపారం మామూలుగానే ఉండి ధోరణి ఆ విధంగా సాగింది.

ముగింపుధరలు (జనవరి 18)

సిల్క్:- అహ్మదాబాద్ 14.60, బాంబే యార్న్ 23.10.

కాటన్ టెక్స్:- బొంబాయి డైయింగ్స్ 97.4, సెంట్రల్ ఇండియా 9.00, వెస్టర్న్ 88.0, ఇండియా యునైటెడ్ 19.0, ఇండియా యునైటెడ్ బాయిలా 2.82, హిందుస్థాన్ 20.00, స్టాండర్డ్ 92.00, వుజేక్ 62.00

మిశ్రమ టెక్స్:- ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 15.5, బెహరూ సుగర్స్ 226.0, బొంబాయి బర్మా ట్రేడింగ్ 52.00, బొంబాయి డైయింగ్ 2.50, ఇండియన్ కాపర్ 8.32, నేషనల్ రేయాన్స్ 376.50, హిందుస్థాన్ మోటార్స్ 16.50, ఇండియన్ ఆటో 99.60, ప్రిమియర్ ఆటో 88.45, నేపనల్ రేయాన్స్ 226.50, సిండియా 14.52, కాకినాడ కెమికల్ 17.72, కాకినాడ్ మోటార్స్ 28.50, వోల్టాస్ 272.50, మహీంద్రా 16.48, ఫుటాప్ 157.5, కాకామిల్స్ 47.50, ఇండస్ట్రియల్ 11.92, శివశక్తిపురి 19.24, కాకినాడ్ 8.25, బాల్ వర్ల్ వర్ 167.50, విస్కోస్ 287.00.

యూనిట్ రేట్

బొంబాయి జనవరి 18

యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ రేటు రేపటిరోజున (14 వ తేదీ) అమ్మకపు ధర 10.50 వద్ద తిరిగి కొనుగోలు ధర 10.00 వద్ద మారకుండా ఉంటాయి.

ప్రత్తి మార్కెట్

బొంబాయి, జనవరి 18

ప్రయివేటుగా గరిష్ఠధర (సిలింగ్ ధర) మించి వేలాలు సాగడంతో నేడు బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్‌లో వ్యాపారం మరీ జరగలేదు. ఇక్కడ మొగలాయీ జరిల్లా సర్ ప్రయివేటుగా 777.00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి జనవరి 18

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో వ్యాపారం నిశ్శబ్దంగా వుంది. ఆముదాలలో వ్యాపారంతా మందకొడిగా సాగినప్పటికీ ముగింపుధర తగ్గడం చూపింది అని వెల్లడి. వ్యాపారం కాపీగా జరిగింది. మొత్తం మీద ఆముదాలలో 10 వేల బ్యాంలీల వ్యాపారం జరిగింది.

ఆముదాలు మార్చి ప్రారంభ ధర 198.50, ముగింపుధర 197.12. అవిసెలు మార్చి ముగింపుధర 48.25, వేరుశెనగ రెడీ, ముగింపు ధర 26.00.

వేరుశెనగనూనె రెడీ, ముగింపుధర 21.70.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, జనవరి 18

ముగింపు ధరలు

క్లియర్డ్ సెక్యూరిటీలు:-

బిర్లా జనవరి 40.25, డబ్లిప్ రబ్బర్ 31.62, గెస్ కీన్ విలియమ్స్ 22.68, హిందీ మోటార్స్ 16.78, బజాజ్ జనవరి 15.44, ఇండియన్ కేబుల్ 38.87, ఇండియన్ అల్యూమినియమ్ 80.25, టి. టి. టాటా 8.81, ఇండియన్ టాపర్ 8.30, టెక్స్టైల్ టి. వి. 25.40, ఇండియన్ బర్న్ 26.00, ఓరియంట్ పేపర్ 88.45, రోలాస్ ఇండస్ట్రీస్ 24.25.

బాన్ కీ యర్డ్ సెక్యూరిటీలు:-

గవర్నమెంట్ సెక్యూరిటీలు 3 శాతం రుణం 19 6 62.00, 4 శాతం 1970 99.00, 3 శాతం 1970-5 90.50, 4 శాతం 1949 99.45, 4 1/4 శాతం 1978 100.10, 4 శాతం పశ్చిమ బెంగాల్ 1967 99.5, 4 1/4 శాతం పశ్చిమ బెంగాల్ 97 99.10, 197 99.0, 4 1/2 శాతం అస్సామ్ 1974) 98.08, 4 3/4 శాతం మద్రాసు 1976 98.0, 4 3/4 శాతం మైసూర్ 1976) 99.70, 4 3/4 శాతం జరిప్సా (19 6 96.50.

కాటన్స్:- మధ్యకొరియా 1.08, భారత్ కామర్స్ 19.00.

బొగ్గు:- సెప్టెంబర్ బొగ్గు 8.50, జనవరి:- ఆంగ్లోఇండియా 181.00, దేవా 126.00 ప్రిఫరెంట్ 4.15.

సిమెంట్స్:- బిర్లా ఖాండ్ 1.25, సోన్ వ్యాలీ 0.8.

కెమికల్స్:- కెమికల్ ఇండియా 5 15.00.

ఎలక్ట్రికల్స్:- కలకత్తా 15.37, పవర్ ఎలక్ట్రిక్ 17.00.

ఇంజనీరింగ్:- కంపెనీలు:- భారతీయ ఎలక్ట్రిక్ 15.00, బ్రిటానియా 9.87, బాల్మర్ లారీ 1.6, ఎంజెల్ ఇండియా 6.8, ఇండియన్ పేపర్ బ్యాగస్ 8.62, టెస్సెన్ ఇండస్ట్రీస్ 26.12, ఇండియన్ స్టీల్ అండ్ వైర్ 26.75.

బొంబాయి మార్కెట్

బుధవారం, 18-1-1965

కంది రెడి	272.0
పుదీన	98.00
పాదరసం	82.00
కర్పూరం	82.00
రాగి తుక్కు	740.00
సీసం	890.00
తగరం	817.00
తుత్తునాగం	460.00
మూడెగింజలు రెడి	
వేరుశెనగ పెద్దవి	56.00
విశాలం	57.00
కొబ్బరి రెడి	53.00
అవిసె పెద్దవి	69.60
చిన్నవి	58.50
ఆముదాలు పెద్దవి	41.25
ఆముదాలు (మధ్యరకం)	41.25
వేరుశెనగనూనె	21.50
అవిసెనూనె	24.50
ఆముదం (మొదట)	20.50
ఆముదం (రెండవ)	18.50
కొబ్బరి నూనె	88.15
మిరియాలు	282.00
బంగారు	890.00

అనపర్తిలో 35 గడియారాలు పట్టివేత

రాజమండ్రి, జనవరి 18 పిటిఐ

రాజమండ్రిలోని సెంట్రల్ ఎక్సయిజు శాఖ మూడవ సెంటెంటు శ్రీ డి. వి. సుబ్బయ్య నిన్నటి రోజున ఇక్కడికి 16 మైళ్ళదూరంలో ఉన్న అనపర్తిలో ఒకచోట 35 విదేశీ గడియారాలను స్వాధీనపరచుకొన్నారు. వాటి ఖరీదు రమారమి మూడువేల రూపాయలు వుంటుంది.

ఆలిర్స్ మహాసభను వాయిదావేయడం చైనాకు లాభదాయకం

జపాన్ అభిప్రాయం

టోకియో, జనవరి 18 పిటిఐ

అల్జీర్స్‌లో జరగవలసిన ఆసియా ఆఫ్రికా రాజ్యాల రెండవ మహాసభను మార్చి 1వ తేదీనుండి మే నెలవరకు వాయిదా వేసిన సందర్భంలో, మహాసభకు తన సమావేశం ఆహ్వానించాలనే ఇండోనేషియా ప్రతిపాదనకు వ్యతిరేకంగా వ్యవహరించ వద్దని జపాన్ విదేశాంగ శాఖ నిర్ణయించినట్టు తెలుస్తోంది.

మహాసభకు అతిథ్యమివ్వవలసిన దేశం అల్జీరియా, మలేషియాను ఆహ్వానించాలని అనేక అనుకంటున్నట్టు దౌత్యవర్గాల ద్వారా తెలుస్తోంది.

మలేషియాను ఆహ్వానించరాదంటూ ఇండోనేషియా చైనా మరింత పిన్న వయస్సు కలిగిన దేశాలను ఆహ్వానించగలదని జపాన్ నిర్ణయాలు భావిస్తున్నాయి.

ఇండోనేషియా చైనాకు తమ ప్రధానాధికారి తరఫున మెజారిటీ లభించినట్టు సమాచారం. ఆసియా-ఆఫ్రికా దేశాల మధ్య చీలికలు తీవ్రంగా రెండు వర్గాలుగా విడదీయడానికి ప్రయత్నించవచ్చునని కూడా వారు భావిస్తున్నారు.

అంతర్జాతీయ స్థాయిన అణ్వాస్త్రబలాల ఏర్పాటుకు సూచన

న్యూఢిల్లీ, జనవరి 18 పిటిఐ

అణ్వస్త్రసంహిత దేశాలు అణ్వస్త్రాలు పూనుకొనకుండా శాంతి పనులు నెరవేర్చడానికి అణ్వస్త్రాలు కలిగి ఉన్న రాజ్యాలు ఒకవిధమైన "కూటమి" నిర్మించడం ఎంతో కాలం అవసరమని అంతర్జాతీయ వ్యవహారాల "రాయల్ ఇనిస్టిట్యూట్" డైరెక్టర్ జనరల్ కె. వెంకటే శ్రీ. యంగర్ పేర్కొన్నారు అన్నారు.

అంతర్జాతీయ న్యాయశాస్త్ర భారతీయ సంఘం మహాసభలో "బిటన్ పరిశోధనా విభాగంలో నడుస్తున్న దృక్పథాలు" అన్న విషయంపై మాట్లాడుతూ యంగర్ పైవిధంగా అన్నారు.

అణ్వస్త్రాలగురించి ఇండియా అభిప్రాయాలన్నీ బిటన్ ప్రభుత్వానికి సంబంధించి శ్రీ పాలపూతి. కలదని అణ్వస్త్ర శక్తులన్నిటిని ఎట్లా అదుపులో ఉంచాలా అన్నదే బిటన్ అయితా. ఇండియా అయితా ఎదుర్కొంటున్న సమస్య అని అయన అన్నారు

అణ్వస్త్రాలఅదుపుదలకోసం. అణ్వస్త్ర రహిత దేశాలకు రక్షణ కల్పించడం కోసం ఒక అంతర్జాతీయ సంస్థ నిర్మాణమో లేక అణ్వస్త్రాల్ని మితిమీర నిర్మాణమో జరగాలని అయన సూచించారు.

ఈ యత్నాలు ఫలించనట్లయితే ప్రతిదేశం అణ్వస్త్రాల నిర్మాణం ప్రారంభించడం ఫలితంగా ప్రపంచం విషమపరిస్థితి వెదుర్కొన గలదని అయన అన్నారు.

ఒమాన్ సమస్యపై చర్చలకు యత్నం

ఐక్యరాజ్యసమితి జనవరి 18 పిటిఐ

ఒమాన్ సమస్యపై సుల్తాన్ సుల్తాన్‌కు ఒమాన్ ఇమామ్‌కు మధ్య చర్చలు జరిగేటట్టు ప్రయత్నించడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఐక్యరాజ్యసమితి అడిహాక్ కమిటీ సిఫార్సుచేసింది.

వేసవిలో కామన్వెల్త్ ప్రధానుల సభ ఏర్పాటుకు ఇండియా సమ్మతి

న్యూఢిల్లీ, జనవరి 18 పిటిఐ

ఈ వేసవికాలంలో కామన్ వెల్త్ ప్రధానుల సమావేశం జరుపడానికి తాను "సూత్రప్రాయంగా" అంగీకారం తెలియజేశానని బిటన్ ప్రధానికి తన ధృవీకరణను లేఖ పంపినట్లు ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పేర్కొన్న ప్రతిపాదనను తిరస్కరిస్తూ తెలిపారు.

బీహార్ రాష్ట్రంలో వివాహానంతరం కాపురానికి తీసికొనిరాగానే పతిని విడిచి కరువులు కలుగుతాయని కామన్ వెల్త్ ప్రధానుల సమావేశం ఏర్పాటు చేయాలని సూచిస్తూ బిటన్ ప్రధాని విల్సన్ తాను లండన్‌లో ప్రధాని శ్రీ శాస్త్రి దృష్టికి తీసుకువచ్చారు. సమావేశం ఏర్పాటుకు తక్కిన అన్ని దేశాల ప్రధానులతోనూ అంగీకరించినట్లే తెలుస్తున్నది అని అయన అన్నారు.

ఒరిస్సా బీహార్ రాష్ట్రాలకు సంభవించిన వ్యవసాయాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు అయన సమాధానం చెప్పారు దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభలపై తన అభిప్రాయాలను కూడా అయన అన్నారు.

ఒరిస్సా బీహార్ రాష్ట్రాలలో ముఖ్యమంత్రి పదవులకు రాజీనామా చేయడం గురించి ప్రశ్నించగా ఇంతకు గురించి "ఏమీ అనలేదు" అన్నారు ప్రధాని

బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం గురించి కూడా ప్రశ్నించగా దానిగురించి కూడా కొన్నాళ్ళు ఆగండి" అని ప్రధాని అన్నారు.

దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభ గురించి చెపుతూ జాతీయ, అంతర్జాతీయ విషయాలపై ప్రధానమైన తీర్మానాలు జరిగాయని అర్థిక వ్యవహారాలపై మహాసభలపై ఆమోదించిన తీర్మానం అత్యంత ప్రధానమైనదని శ్రీ శాస్త్రి అన్నారు అర్థిక వ్యవహారాలపై తీర్మానం అర్థికాభివృద్ధి పారిశ్రామిక ప్రణాళికా రచనకు సంబంధించిన సమస్యలవిషయంలో మూడవ పంచవర్ష ప్రణాళికకు తుదిరూపు మీద ముందు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొనవలసి ఉంటుందని అయన అన్నారు.

ఈశాన్యాంతంలో సమాంతరంగానే వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని ప్రాజెక్టులు, కార్యక్రమాలను సమర్థవంతంగా త్వరితగతిని పూర్తిచేయాలని, అందులో ప్రత్యేకంగా పాత్ర చెప్పడం జరిగిందని, అర్థిక వ్యవహారాలకు సంబంధించిన మంత్రిత్వశాఖలలో పరిపాలనా వ్యవస్థను చక్కబరిచి అవసరమైన దానిని నియమించాలని కూడా సూచించడం జరిగిందని అయన అన్నారు.

వ్యవసాయశాఖను సమాజాభివృద్ధి శాఖలో విలీనపరచాలన్న ప్రతిపాదన మైనా ఉందా అని ప్రశ్నించగా తుది నిర్ణయం ప్రస్తుతం మంత్రివర్గ పరిశీలనలో ఉందని శ్రీ శాస్త్రి చెప్పారు.

అణ్వస్త్రరహిత దేశాలకు అణ్వస్త్ర రక్షణ కల్పించే విషయం బిటన్ ప్రధాని నుండి లేఖ ఏమైనా వచ్చినదా అని ప్రశ్నించగా "లేదు" అన్నారు.

ఐక్యరాజ్యసమితి నుండి పైదొంగే విషయంలో ఇండోనేషియా ప్రెసిడెంట్ సుకర్నో నుండి తనకు ఎటువంటి లేఖ అందలేదని కూడా ప్రధాని చెప్పారు ఈ విషయంపై ఇండోనేషియా నుండి విదేశాంగ శాఖకు ఏదైనా లేఖ వచ్చిందేమో శాసనిర్మాణ చెప్పలేనని ప్రధాని అన్నారు.

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు ఆధారపడునది



లోధ్ర

ఆరోగ్య సౌభాగ్యములకు

65 సంవత్సరముల పైగా ప్రసిద్ధి పొందినది

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14

సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

సికింద్రాబాద్ - కరీంనగర్ - వరంగల్ - జగిత్యాల - పెద్దపల్లి

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా

బెల్లంపల్లి, హైదరాబాద్

సంవత్సరానికి సుమారుగా రు. 12,000/- ఖరీదైన వివిధ వేతనాలిచ్చి పనులు చేయడానికి సీనియర్ సిబ్బందిని హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా తన సిబ్బందిని ఉపసంహరించుకొనుటకు పెండర్లు దరఖాస్తు సంస్థకు చేయవలసిన 1966 ఫిబ్రవరి 1 వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా అందజేయవలెను.

కారణంయేమంటే ఏ పెండరు పైన కాగితాలు పెట్టి హక్కు కాలేదు ఉన్నది. అన్నిటికన్నా తక్కువ పెండరు పైన సంతకాలను సిద్ధాంతం కూడా లేదు ఉన్నకున్న రేట్లు ఎప్పుడూ తక్కువ కంటే చేయకున్న రోజులుంచి 1966 మే నెలవరకు తేదీ వరకు అమలులో వుంటాయి. అడిగినప్పుడల్లా పెండరు పత్రములు తప్పక తీసుకువచ్చి ఇవ్వాలి.

పెండరుపారమును కార్యాలయం పనిచేసే రోజులలో 1966 జనవరి 25వ తేదీన 10.30 మొదలు 4 గంటలమధ్య పొందవచ్చును. పెండర్లను దాఖలు చేసినప్పుడు ప్రతిపెండరుకు 2 1/2 శాతం లెక్కన ధరావతుగా రు 500లు చెల్లించాలి. పెండరు నిర్ణయం అతిగానే మొత్తం బాకీను చేయబడుతుంది.

జి. గోపాలకృష్ణ వాయుడు రిజిస్ట్రార్

మా

కాతాదారులందరకు

యివే మా సంక్రాంతి శుభాకాంక్షలు

మేనేజరు,

హైదరాబాద్ కాంచి ఫోన్ : 41588

The A.M.L.T. Co., (Regd.)

(Ho) గుంటూరు

మా పోషకులకు-మిత్రులకు-అభిమానులకు

సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ వేంకటేశ్వర వస్త్రాలయ.

లక్డీకాపూల్, హైదరాబాద్, ఫోన్ : 34997

(జంటనగరాలలో మాకు బ్రాంచీలు లేవు)

S. P. L. T. Co., PHONE : 47111

శ్రీ పాండురంగా లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీ,

హైదరాబాదు వారు

సంక్రాంతి పండుగ సందర్భమున

తమ శాఖాదారులందరకు

శుభాకాంక్షలు

తెలుపుచున్నారు

— మేనేజర్

(Manju)

నేడే చూడండి ! నేడే చూడండి !

రామదాసు

ప్రదర్శన కేంద్రాలు

బసంత్ హైదరాబాద్ * రాజేశ్వర్ సికింద్రాబాద్

రోజూ : 1.30, 5.45, 9.45 గంటలకు

ఇంకా:

రాజరాజేశ్వరి వరంగల్ | రమేశ్ నిజామాబాద్ | సుందర్ జమ్మికుంట

- అస్సి ఇండియా రిలీజ్ -

మా పోషకులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారిచే తళాచిపై మంజూరు చేయబడిన



యూనివర్సల్ గ్రూడ్ ఆయిలు ఇంజను

5/6 BHP — 650 RPM

విడి భాగములు ఎల్లప్పుడు దొరుకును

తళాచి ఋణపత్రములపై రెడీ స్టాకునుండి పల్లయిచేయబడును

ది అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెనీ

4&5 దుర్గాభవన్ కాప్రోతిరోడ్, సికింద్రాబాద్.

ఫోన్ : 74779 గ్రామ్స్ : AGRIENGCO

(S.K.P.)

అస్సి పన్ను హెచ్చింపు ప్రతిపాదనను కార్పొరేషన్ అంగీకరించక పోవచ్చు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18

జంటనగరాలలోని అస్తులపై పన్నును 26 శాతం మేరకు పెంచాలని, స్థాయీసంఘం చేసిన ప్రతిపాదనను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషను అంగీకరించక పోవచ్చు.

మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ సమావేశం నిన్నరాత్రి ఇక్కడ జరిగింది ప్రస్తుతం అస్తి పన్నులను ఎక్కువగా హెచ్చించడం సముచితం కాదని పలువురు సభ్యులు వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఆదాయాన్ని అభివృద్ధి చేయటంపట్ల స్థాయీ సంఘం చూపుతున్న ఆసక్తి, కాంగ్రెస్ కాదించారు.

పార్టీ సభ్యత్వ వివరాలు వెలిబుచ్చుతు, ఆస్తి పన్నును కొద్దిగా హెచ్చించి పరిపాలనా శాఖ వ్యయంలో పొదుపుపరిచినట్లయితే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని సూచించింది.

పరిపాలనా శాఖలో పొదుపుపరిచి నిధిని ప్రోత్సహించే చర్యలను అమలుపరచటం వల్ల రాబడి 12 లక్షల రూపాయలు వ్యయం తగ్గుతుందని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయం వెలిబుచ్చింది. ఇందువల్ల 12 లక్షల రూపాయలు లోటు కూడా భర్తీకాగలదని పార్టీ సూచించింది.

కరేళాల రుసుం హెచ్చింపునకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది.

స్థాయి సంఘం చేసిన సిఫార్సుల విషయంలో జనవరి 19 వ ప్రారంభ మధ్యే బడ్జెటు ప్రతిపాదనలపై జరిగే చర్చలలో కాంగ్రెస్ సభ్యులు కొన్ని విశ్వాసాత్మక సూచనలు చేస్తారని తెలుస్తుంది.

ఖాట్మాండుప్రదర్శనంలో అంబర్ చరఖా

కాట్మాండు, జనవరి. 18 పి.టి.ఐ

భారత దేశపు గ్రామీణ పరిశ్రమకు మూలస్థానం కలిగించిన అంబర్ చరఖా ప్రస్తుతం ఇక్కడ నిర్వహించబడుతున్న భారత ప్రదర్శనంలో ప్రముఖస్థానం వహిస్తూంది.

చరఖా ప్రయోగాన్ని చూడటానికి ఈశిబిరంవద్ద అనేకమంది ప్రేక్షకులు గుమికూడుతున్నారు.

వినోదంద్వారా విద్యా ప్రచార లక్ష్యం

బాలల చిత్రాల గోష్ఠిలో గోపాలరెడ్డి సూచన

న్యూఢిల్లీ, జనవరి 18 పి.టి.ఐ

సినిమాకు సంబంధించిన వివిధాంశాలను గురించి ఐదురోజులపాటు జరిగిన చర్చాగోష్ఠి నేడు ఇక్కడ ముగిసింది. ఆఖరుబాటి పదమ్సుకు బాలల ఫిల్మ్ సొసైటీ చైర్మన్ శ్రీ కె. గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. బాలల చిత్రాలను గురించి చర్చాగోష్ఠి జరిగింది

ఈచర్చలో దాదాపు అరుగురు మంది వక్తలు పాల్గొన్నారు. బాలలచిత్రాలు వినోదంద్వారా విద్యాప్రచార లక్ష్యం కలిగివుండాలని శ్రీ గోపాలరెడ్డి పారంభోపన్యాసంలోను, ముగింపు ప్రసంగంలోను సూచించారు. బాలల సాహిత్యం, బాలల రంగస్థలం, బాలల చిత్రాలు అన్నివి పరస్పర సంబంధంకలిగి ఉన్నాయని అన్ని విశాలంలోనే అభివృద్ధి చెందాలని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

మలేసియాపై జకార్తా యుద్ధం ప్రకటించవచ్చు

జకార్తా, జనవరి 13 (రాయిటర్)

ఇండోనేషియా తనంతటతాను మలేసియాపై యుద్ధం ప్రకటించవలసిరావచ్చు. కాదు జరిగితే మాత్రం త్రిపక్షకూటగల్ అధ్యక్షుడు సుకర్నో నేడు ప్రకటించారు

మలేషియాపై యుద్ధం ప్రకటిస్తారా అని ప్రెసిడెంట్ ప్రాసాదంలో జరిగిన పత్రికా విలేకరులగోష్ఠిలో అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సుకర్నో పై ప్రకటన చేశారని "అంతారా" వార్తా సంస్థ తెలియజేసింది మరి ఇండోనేషియాపై దాడి జరిగే ప్రమాదం ఉందా అని ప్రశ్నించగా" చెప్పలేం" అన్నారు.

"రాజీ చర్చలు జరుపుతారు అన్నారా?" అని ప్రశ్నించగా "చూస్తున్నారుగా! ప్రతిరోజు పొద్దుటి నుండి శాంతి ప్రొద్దుపోయే వరకు ఎంతగా పరిశ్రమించవలసివస్తుందో. అయినా రాజీ కూడా చేస్తానని ఎప్పుడూ అనలేదు-" అన్నాడు ప్రెసిడెంట్ సుకర్నో.

ఇండోనేషియా ఐక్యరాజ్యసమితి నుండి వైదొలగడం జరిగిపోయింది ఇంక ఆసియాటు గైకొనే చర్యలేమిటవు అని కూడా అయన అన్నారు.

ఇండోనేషియాలో మంత్రివర్గంలో మార్పులు జరుగనున్నాయన్న వార్తలు జ్యాపించినన్న ఈ పండర్భంలో మరొక్క మంత్రులందరిని పిలిచిచర్చలు సాగించడానికి ప్రాధాన్యమిస్తున్నారు

సుకర్నో చర్చల కోసం రప్పించిన మంత్రులలో విదేశాంగ మంత్రి సుబాండ్రియో ఆర్థిక వ్యవహారాల మంత్రి అడమ్‌మలిక్, జాతీయ మంత్రి యూసుఫ్ సుదారాలం, కేంద్ర బ్యాంక్ వ్యవహారాలమంత్రి జాక్సర్ ప్రొఫెసర్ ఉన్నారు.

మలేసియా రక్షణకు బ్రిటిష్ సైనికులసంసిద్ధత

సింగపూర్ జనవరి 13 (ఎ.పి.)

బ్రిటిష్ పౌరాధికారికి చెందిన ప్రత్యేక బలగం మలేసియా రక్షణకు సర్వ సన్నద్ధంగా ఉన్నదని బ్రిటిష్ రాయల్ మెరైన్స్ కమాండింగ్ జనరల్ నిన్న రాత్రి ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు

సుశిక్షితులైన రెండువేల మంది మెరైన్ సైనికులు ఈదేశంలో ఉన్నారని అందులో సగంమంది బోర్నియో పోరాటంలో పాల్గొంటున్నారని జనరల్ మాల్కోమ్‌మాక్ రైట్-టేలర్ వెల్లడించారు.

సోవియట్ ప్రధానితో భుట్టో సమావేశం

కరాచీ జనవరి 13 (రాయిటర్)

సోవియట్ ప్రధాని అలెక్సీకోసిగిన్ నేడు క్రెమిన్ భవనంలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ఫీ ఎ భుట్టోతో సమావేశం జరిపారని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది

పాక్ విదేశాంగ మంత్రితో కూడా పాక్ రాయబారి ఇళ్యాస్ అలాగే విదేశాంగశాఖ సెక్రటరి జనరల్ కూడా వచ్చారు

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికోతో కూడా చర్చలలో పాల్గొన్నారు

నాటో కూటమి నుండి ఫ్రాన్స్‌వైదొలగేసూచన

హేగ్, జనవరి 13 ఏ.యఫ్.పి

నాటోకూటమినుండి 1969 సంవత్సరంలో ప్రాథమిక బాధ్యతల్ని ఉపసంహరించుకోవాలని ఫ్రాన్స్ ప్రెసిడెంట్ డిగాల్ సంకల్పించినట్టు బ్రిటన్ రక్షణమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి డిక్ టబర్న్ నేడిక్కడ ప్రకటించారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఒక జానపద నృత్యబృందం ఈ నెల 4 న్యూఢిల్లీకి బయల్దేరి వెళ్లుతున్నది ఈ బృందంవారు మాధురీ నృత్యాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం.

అతివాద కమ్యూనిస్టుల అజ్ఞాతవాసం

చండీగఢ్ జనవరి 13 (పి.టి.ఐ.)

పంజాబ్‌లో పోలీసులకు చిక్కకుండా అజ్ఞాతవాసంలోకి వెళ్ళిన కమ్యూనిస్టులు సమారు డజన్ మంది ఉన్నారు

ఎగ్జిబిషన్ థియేటర్‌లో 24న 'ముకేష్ నైట్' కార్యక్రమం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 12

డిస్కవర్ స్కౌట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన ఈ నెల 24న నేడు రాత్రి 9 గంటలకు ఎగ్జిబిషన్ థియేటర్‌లో ముకేష్ నైట్ కార్యక్రమంజరుగుతుంది

గత నవంబర్‌లో జరుగవలసిన ఈ కార్యక్రమాన్ని ముకేష్ కు సుస్తి చేయడవల్ల కాయిదా వేయవలసి వచ్చినట్టు కరీ విద్యాపాకుడు నేదిడ్ లింగ్‌డన్ నేడిక్కడ తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల వచ్చే ఆదాయాన్ని కరైపి అడ్వెంటిస్టు స్కూలుకు విరాళంగా యివ్వ వలసిన్నట్టు ఆయన వెల్లడించారు.

పెకింగ్ ఆక్రమణకు భారతప్రభుత్వ తిరస్కృతి

న్యూఢిల్లీ, జనవరి 18 పిటిఐ

గత డిసెంబర్ నెలలో భారత వైమానిక దళ విమానాలు మూడు సార్లు చైనా భూభాగంలోకి చొచ్చుకొని వెళ్లాయని పెకింగ్ చేసిన ఆరోపణలను భారతప్రభుత్వం తిరస్కరించివేసింది

డిసెంబర్ 26 వ తేదీనాడు చైనా పంపిన ఆక్షేపణ పత్రానికి సమాధానంలో ఇండియా చైనా ప్రభుత్వం ప్రచారం చేసిన ఆరోపణలను కల్పించినదిగా పేర్కొన్నది

చైనా చేసిన ఆరోపణలను జాగ్రత్తగా పరిశీలించవలసిందిగా అని కేవలం సరిహద్దులకైనవని, అభూతకల్పనలని స్పష్టమైనదని ఇండియా లేఖ పేర్కొన్నది.

భారత ప్రభుత్వ సమాధానం చైనా రాయబార కార్యాలయానికి పోయినారం నాడు అందజేయబడింది

వియత్నాంలో బౌద్ధ విద్యార్థుల తిరుగుబాటు

సైగాన్, జనవరి 18 ఎ యఫ్ పి

ప్రభుత్వ వ్యతిరేక బౌద్ధ విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో వియత్నామ్ మధ్య ప్రాంతంలో నేడు తిరుగుబాటు చెలరేగింది.

వియత్నామ్ పూర్వపు రాజధాని అయిన హ్యూనగరం విమానాశ్రయాన్ని ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శకులు స్వాధీన పరచుకున్నారు. సైగాన్ హ్యూనగరాల మధ్య విమానాల రాకపోకలను రద్దుచేసారు

హ్యూమండలంలో సైనికపరిపాలనాధికారి నిరాయుధులైన విద్యార్థుల సంఘాలు సైనికం చేసుకున్నారని ఇక్కడకు అందిన వార్తలు పేర్కొంటున్నాయి

ఈ ఉద్యమం ప్రధానంగా దక్షిణ వియత్నామ్ ప్రధాని ట్రాన్ వాన్ హువాంగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాధీన పరచుకున్నారు. సైగాన్ హ్యూనగరాల మధ్య విమానాల రాకపోకలను రద్దుచేసారు

హ్యూమండలంలో సైనికపరిపాలనాధికారి నిరాయుధులైన విద్యార్థుల సంఘాలను